_విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.22.06.2018.**

# ఈవ్‌టీగ్ చేస్తు పట్టుబడిని 235 మందికి రెండు రోజుల పాటు వాసవ్య మహిళా మండలిలో కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు ప్రభుత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు "మహిళా మిత్ర" పేరుతో ప్రత్యేక విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రపధమంగా ఏర్పాటు చేయడం జరిగింది. సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడం, మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా, భద్రత కల్పించి ఆత్మస్థైర్యాన్ని అందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించి వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ఈ క్రమంలో నగరంలో మహిళలు స్వేచ్చగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు వాసవ్య మహిళా మండలిలో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

**<u>అదుపులోకి తీసుకున్న ఈవ్‌టీర్ల వివరాలు జోన్‌ల వారిగా :</u>**

- ✯ సెంట్రల్ జోన్ -54
- ✯ ఈస్ట్ జోన్ -30
- ✯ సౌత్ జోన్ -52
- ✯ నార్త్ జోన్ -57
- ✯ వెస్ట్ జోన్ -42

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ ప్రదేశాల్లో అదుపులోకి తీసుకున్న మొత్తం 235 మంది ఈవ్‌టీజర్లకు ది.21.06.2018 మరియు 22.06.2017న రెండు రోజుల పాటు వాసవ్య మహిళా మండలిలో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహింహించి, వీరికి స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించడంతో పాటు జీవితంలో జరిగే పొరపాట్లను మనిషి సరిదిద్దుకుని, మంచి పనులకు శ్రీకారం చుట్టాలని ఈవ్‌టీజర్లకు తెలియజేసి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో నగరంలోని ప్రజలు కూడా వారి వారి ఏరియాలో ఏక్కడైనా ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను వేధించడం వంటివి జరుగుతుంటే వారు డయల్ 100కు, 4Th లయన్ యాప్‌ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న కంట్రోల్‌రూం పోలీసులు వెంటనే అక్కడ దగ్గర్లోని మహిళా రక్షక్ బృందాలకు తెలియజేయటం, మహిళా రక్షక్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడం జరుగుంది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో విజయవాడ లా&ఆర్డర్ -1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం, మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ నాయుడు, వాసవ్య మహిళా మండలి శ్రీమతి డా॥ కీర్తి మరియు కౌన్సిలర్‌లు, మహిళా మిత్ర కోఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

--- xx ---